


# మొబైల్ స్లింగ్ పౌచ్ ని తయారు చెయ్యడం ఎలా

ఇది చాలా సులభంగా అర్థం అయ్యే వీడియో , మీ సెల్ ఫోన్ కి స్లింగ్ పౌచ్ ని ఎలా తయారు చెయ్యాలో ఇందులో మీరు నేర్చుకుంటారు.. ఒక సారి మీరు నాతో ప్రాక్టీస్ చేస్తే బాగుంటుంది కదా



దీనిని మొదలు పెట్టడానికి మీకు కావాల్సినవి:

- 9/13 అంగుళాల ఫ్యాబ్రిక్ .
- అదే సైజ్ లో మీ సెల్ ఫోన్ కి కనీసం మూడు అంగుళాలు ఎక్కువగా ఉండేలా మరో మూడు బట్టముక్కలు వీటిలో ఒకటి ప్రింటెడ్ బట్ట ముక్క ఉంటే బాగుంటుంది .
- డెకరేషన్ కోసం ఒక బటన్ .
- అతుక్కోడానికి ఒక అంగుళం వెల్క్రో
- స్లింగ్ కోసం ఒక పొడవాటి రిబ్బన్

సమానముగా ఉన్నా ఆ మూడు బట్టముక్కల్ని ఒక దాని మీద ఒకటి సమానం గా అమర్చాలి , ..అయితే ఆ ప్రింటెడ్ బట్ట రెండు ముక్కల మధ్య ఉంచాలి , ప్రింటెడ్ బట్ట కుడివైపు దళసరి గా ఉన్న బట్ట పై , పై భాగం మీ వీడియో లాగా కనిపిస్తూ ఉండాలి. గుండు సూదులతో బట్ట కుడివైపు ని అన్నీ పొరలతో సమానంగా ఉంచి గుచ్చాలి .

ఇప్పుడు బట్టని మిషన్ దగ్గరకు తీసుకువెళ్లి స్టిచ్ పేటన్ సెలక్టర్ ని A వద్దకు ఉంచి స్టిచ్ పొడవుని 2, 3 మధ్య లో ఉంచాలి .


సూదులు గుచ్చిన సైడ్ ని ప్రెషర్ ఫుట్ అంచు వైపు సరిగ్గా అలైన్ చెయ్యాలి. ప్రెషర్ ఫుట్ ని కిందకు దించి కుట్టడం మొదలు పెట్టాలి , కుడుతున్నప్పుడు ఆ పిన్స్ ని తీసేయడం మర్చిపోకండి. బట్ట ఆ చివరకి వచ్చిన తరువాత స్టిచ్ సెలక్టర్ ని రివర్స్ చేసి కొన్ని కుట్లు వేసి రిలీజ్ చేస్తూ ఉండాలి..ఆ విధంగా చివరి వరకు కుట్టాలి .



ఆ తరువాత ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తి బట్టని బయటకు తియ్యాలి ..థ్రెడ్ కట్టర్ తో దారపు పోగుల్ని కత్తిరించాలి .
ఇంతవరకు మీ బట్ట కుడివైపు లో కుట్టారు. ఇప్పుడు దళసరి ఫ్యాబ్రిక్ ని, ప్రింటెడ్ ముక్కని పక్కపక్కన ఉండేలా ఓపెన్ చెయ్యాలి వాటిని ఫ్లాట్ గా ఉంచాలి , రెండు వైపుల వేలాడుతున్నా అదనపు దారం పోగుల్ని కత్తిరించాలి .

ఇప్పుడు కుట్టిన ముక్కల్ని పెద్ద బట్టమీద ఒకదానికి ఒకటి ఎదురుగా పరిచి ఉంచాలి , అంచులు కదలకుండా ఉండడమ్ కోసం సైడ్ ల్లో వీటిని కలిపి  పిన్ చెయ్యాలి. ఇప్పుడు పిన్ వైపు నుంచి కుట్టుకుంటూ ముందుకు వెళ్ళాలి , ప్రెషర్ ఫుట్ కి అలైన్ అయ్యేలా చూసుకోవాలి.

రివర్స్ స్టిచ్ సెలక్టర్ తో ఎస్టిసిహెచ్ ని మూసి పెట్టాలి , బట్టకి ఎదురు సైడ్ లో చివరి వరకు సరాసరి కుట్టాలి , చివరి అంచుల్లో కూడా స్టిచ్ ని లాక్ చెయ్యాలి .



ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తి బట్టని పైకి తియ్యాలి , థ్రెడ్ కట్టర్ తో దారపు పోగుల్ని కత్తిరించాలి , కుట్టిన ముక్కని తిరగేసి దానిని ఓపెన్ చేసి పొడుగ్గా ఫోల్డ్ చెయ్యాలి , అంచులు పెర్ఫెక్ట్ గా మ్యాచ్ అయ్యేలా అమర్చాలి , ఇప్పుడు బట్టని ఫుట్ కింద ఉంచాలి , రివర్స్ బటన్ ని ఉపయోగించి స్టిచెస్ ని లాక్ చేసి ఓపెన్ సైడ్ నుంచి కుట్టుకుంటూ వెళ్ళాలి.

జాయింట్ ని సమీపిస్తున్నప్పుడు మెషీన్ ని ఒక సారి ఆపాలి , జాయింట్ కుట్ల వద్ద అలైన్ చేసి రెండు వైపులా కొంచెం ఖాళీ ఉంచి కుట్టు కొనసాగించాలి .

మీరు కార్నర్ కర్వ్ కి చేరుకోగానే అక్కడి షేప్ ని ఫాలో అవ్వాలి , ..ఆ వంపుల వద్ద నెమ్మదిగా కుట్టాలి,  అవసరం అయితే బట్టను అటు ఇటు జరపడానికి ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తుతూఉండాలి , రెండవవైపు కూడా జాగ్రత్తగా కుట్టుకుంటూ ముందుకు వెళ్ళాలి  ..రివర్స్ స్టిచ్ సెలక్టర్ ని కిందకు దించి అంచుల వద్ద స్టిచ్ ని లాక్ చెయ్యాలి , ప్రెషర్ ఫుట్ కి పైకి ఎత్తి బట్ట ని పైకి తీసి అదనంగా వేలాడుతున్నా దారపు పోగుల్ని కత్తిరించాలి.

ఇప్పుడు మీరు మూడు వైపులా కుట్టారు. ఒక సైడ్ మాత్రం ఓపెన్ గా ఉంది ..ఫ్లాప్ చాలా నీట్ గా ఉండడం కోసం సమదూరం ఉండేలా కర్వ్ వెంబడే కుట్టాలి .. కుట్టిన కుట్టు మీద తిరిగి కుట్టు పడకుండా చూసుకోండి.





ఇప్పుడు బట్టని జాగ్రత్త గా ఓపెన్ సైడ్ నుంచి తిరగేయ్యాలి , కర్వ్స్ అన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి , కుదరకపోతే పిన్ ఉపయోగించి కుట్ల దగ్గర సేఫ్ బాగా ఉండేలా చూడాలి , అతుకులు ఫ్లాట్ గా ఉండేలా పీసెస్ ని క్రీజ్ చెయ్యాలి..షేప్ సరిగ్గా రాగానే పైన ఓపెన్ గా ఉన్న సైడ్ ని పట్టుకొని రా అంచుల్ని ఒక ½ అంగుళం లోపలికి దూర్చాలి .

ఫోల్డ్ చేసిన సైడ్స్ ని అలైన్ చెయ్యాలి. ఆ తరువాత ఫోల్డ్ ని ప్రెషర్ ఫుట్ కింద ఉంచాలి. అంచుల వెంబడే ఫోల్డ్ ని కుట్టాలి , బట్టని బయటకు తియ్యడానికి ప్రెషర్ ఫుట్ ని ఎత్తాలి.. అదనపు దారపు పోగుల్ని కత్తిరించాలి.

ఇప్పుడు కుట్టిన పీసెస్ ని తిరగేయ్యాలి , వెల్క్రో ముక్క ని సేపరేట్ చెయ్యాలి , రఫ్ గా ఉండే సైడ్ వద్ద కర్వ్ ఉన్న చోట సెంటర్ లో వెల్క్రో ని టాప్ కి ½ అంగుళం దూరం లో అమర్చాలి.



రివర్స్ స్టిచ్ సెలక్టర్ ని ఉపయోగించి కుట్టు ని మూడివెయ్యాలి .


పూర్తి అయిన ఆతరువాత ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తి ఫ్యాబ్రిక్ ని తీసి అదనపు దారపు పోగుల్ని కత్తిరించాలి , ఇప్పుడు బట్ట ని బోటమ్ సైడ్ ఫోల్డ్ చెయ్యాలి , అప్పుడు కుట్టిన అంచు ఫ్లాప్ అతుకువద్దకు వస్తుంది , అడుగున బట్టమీదా పొజిషన్ ను గుర్తు పెట్టి ఫ్లాప్ ని ఫోల్డ్ చెయ్యాలి , అంచుల్ని మార్క్ చెయ్యడానికి తడిగుడ్డతో తుడిస్తే పోయేలాంటి మార్కర్ ని ఉపయోగించాలి .





ఇప్పుడు వెల్క్రో ఆపోజిట్ సైడ్ గుర్తు పెట్టిన చోట ఉంచాలి , ఫోల్డ్ ఓపెన్ చేసి కుట్టు మిషన్ నుంచి బయటికి తీసేయాలి.

ఈ వెల్ క్రూ పిసెస్ అంచువెంబడే కుట్టాలి .. ఫ్యాబ్రిక్ ని బయటికి తీసి రెండువైపుల వేలాడుతున్నా అదనపు దారపు పోగులను కత్తిరించాలి .



బట్ట ముక్కని తిరగేయ్యాలి , ..బట్ట ని ఫోల్డ్ చెయ్యాలి , అప్పుడు పై భాగం కుట్టిన సైడ్ వద్ద ఉంటుంది. ఇప్పుడు ఇక మిగిలింది ఓపెన్ సైడ్స్ ని కుట్టి స్లింగ్స్ తగిలించడమే , మీరు కావాలంటే రిబ్బన్ ని తగిలించవచ్చు. అది అప్పుడు దాన్ని ఉపయోగించడం ఈజీ గా ఉంటుంది ..లేదా మిగిలిపోయిన ఫ్యాబ్రిక్ తో ...మీరు సొంతంగా స్ట్రాప్ తయారు చేసుకోవచ్చు.

రిబ్బన్ ఒక అంచు తీసుకొని ..టాప్ సైడ్ అంచుల్లో దూర్చాలి , అంచు ప్రెషర్ ఫుట్ కింద సరిగ్గా ఉంచాలి , ఆ తరువాత ప్రెషర్ ఫుట్ ని కిందకి దించాలి , అంచువెంబడే కుట్టాలి , రివర్స్ స్టిచ్ ని స్టిచ్ తో ముడివెయ్యాలి.







కుడుతున్నప్పుడు అంచుదాటకుండా చూసుకోవాలి , చివరి వరకు కుట్టాలి , చివరికి వచ్చాక రివర్స్ స్టిచ్ తో ముడివెయ్యాలి .

రిబ్బన్ ని తీసుకొని ట్విస్ట్ ని తొలగించాలి,    రెండవవైపు రిబ్బన్ ను ఎదురుగా ఓపెన్ సైడ్ లో దూర్చాలి , మొదట చేసిన విధంగానే మీరు రీపీట్ చెయ్యాలి,.అంచుల వెంబడే కుట్టాలి ,  అంచులు నీట్ గా ఉండేలా చూసుకోవాలి.. చివరకి వచ్చిన  తరువాత రివర్స్ స్టిచ్ వెయ్యాలి.

కుట్టడం ఆపి ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తి బట్టని పైకి తియ్యాలి , దారాలు బయటకు లాగి అదనంగా వేలాడుతున్నవాటిని కత్తిరించాలి .

మీ సెల్ ఫోన్ పౌచ్ రడీ ..మీరు వెల్క్రో  అతికించిన చోట ఫ్లాప్ మీద కుట్లు కనపడకుండా ఉండాలంటే మీరు ఏదో ఒక డెకరేటివ్ ఫ్లవర్ దీనిని కనపడకుండా చేయవచ్చు , లేదా అందమైనా బటన్ పెట్టవచ్చు , మీ సమీపం లోని దుకాణం లోంచి తెచ్చి కుట్టు మీద ఏర్పాటు చేయవచ్చు , ఫ్యాబ్రిక్ గ్లూ ఒక చుక్క అక్కడే వేసి దాన్ని ఫ్యాబ్రిక్ గ్లూ కి అతికించవచ్చు. కొంచెం సేపు నొక్కి పట్టుకొని కొన్ని గంటల పాటు అలాగే వదిలేయాలి.

ఇప్పుడు మీరు మీ మొబైల్ పౌచ్ ని పట్టుకొని దర్జా గా హుందాగా వెడుతూ ఉండొచ్చు .

రకరకాల రంగులతో, బట్టలతో అలంకరణ వస్తువులతో మీరు ప్రయోగాలు చేయవచ్చు , అన్నిటికి అనుసరించే పద్ధతి ఇదే ..తయారు అవ్వగానే దాన్ని తగిలించుకొని మాకు కూడా చూపించండి సంతోషిస్తాము.